# అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల దరి చేర్చటానికీ

# ల్యాబ్ టు ల్యాండ్ కీ - క్యాప్ కార్యక్రమం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభృవద్ధి సంక్షేమ కార్యక్రమాలపై గ్రామీణ ప్రజలలో అవగాహన తీసుకొని రావటానికి ఎ.ఎం.ఆర్. అపార్డ్ చేస్తున్న కృషి ఆమోఘమని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డి. మాణిక్య వరప్రసాద్ అన్నారు. తేది 19-5-న అపార్డు సందర్శించిన మంత్రి మాట్లాడుతూ ప్రజల సాధికారత లక్ష్యంగా అపార్డు అమలు చేస్తున్న కీ-క్యాప్ కార్యక్రమం వల్ల రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చీదేడు గ్రామంలో వచ్చిన సామాజిక చైతన్యం యావత్ రాష్ట్రానికీ మార్గదర్శకం అని అన్నారు. కేవలం 6 నెలలో చీదేడు గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దటం, గ్రామంలో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్య రంగాలలో జరుగుతున్న కృషి అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మద్యపాన నిషేధం, పారిశుద్ధ్య సాధన రెండు క్లిష్టమైన సమస్యలని చీదేడు గ్రామ పంచాయితీ. ఈ రెండు రంగాలలో మార్పు సాధించటం ఆదర్శనీయమని, తాను ఈ గ్రామాన్ని త్వరలో సందర్శిస్తానని అన్నారు. చీదేడులో అపార్డ్ చేసిన కీ-క్యాప్ ప్రయోగం గూర్చి కమీషనర్ కె. చంద్రమౌళి అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో వివరించారు.



మంత్రి శ్రీ మాణిక్య వరప్రసాద్ అపార్డ్ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. అపార్డులో సుమారు 50 లక్షల రూపాయలతో అధునాతన శిక్షణా సౌకర్యాలతో నిర్మించిన. ఇ - సెమినార్ హాల్‌ను ప్రారంభించారు. ఈ - సెమినార్ హాల్‌లో సుమారు 50 మందికి శిక్షణ ఇవ్వవచ్చు. ఇంటర్‌నెట్, వీడియో కాన్ఫరెన్సు సదుపాయలతో ఏర్పాటు చేసిన ఈ - కాన్ఫరెన్సు హాలు మరే ఇతర యస్.ఐ.ఆర్.డి.లలో



లేదని అపార్డు కమీషనరు కె. చంద్రమౌళి వివరించారు. వీడియో కాన్ఫరెన్సు సదుపాయంతో మంత్రి మాణిక్య వర ప్రసాద్ 5 ప్రాంతీయ శిక్షణా సంస్థలతో సంభాషించారు. చీదేడులో జరిగిన కీ - క్యాప్ ప్రయోగం తన నియోజక వర్గంలో మండలానికి ఒక్క గ్రామంలో చేపట్టాలని అపార్డును కోరారు. ఈ సందర్భంగా అపార్డు వార్షిక క్యాలండరు 2011-12ని రాష్ట్ర మంత్రి మాణిక్య వరప్రసాద్ విడుదల చేసారు. భారత్ నిర్మాణ్ వాలంటీర్‌ల శిక్షణకు సంబంధించిన సి.బి.టి.ని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి రెడ్డి సుబ్రహ్మణ్యం విడుదల చేసారు.

